# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 1 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 13 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# సర్వర్‌లో లోపాలు.. సాంకేతిక సమస్యలు

### రాజీవ్ యువవికాసం దరఖాస్తులకు డెడ్‌లైన్

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ప్రక్రియలో తీవ్ర సమస్యలు

### సర్వర్ లోపాలు, సాంకేతిక సమస్యలతో ముందుకు సాగని దరఖాస్తులు

### ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న దరఖాస్తుదారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** యువత స్వయం ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువవికాసం దరఖాస్తు ప్రక్రియలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. సర్వర్ లోపాలతో పాటు సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీంతో ఇంటర్నెట్, మీ సేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు కాస్తున్నారు. కొన్నిసార్లు అప్లికేషన్ చివరిదశకు వెళ్లిన సమయంలో సర్వర్ మొరాయిస్తుండటం, దరఖాస్తు సమర్పించిన తర్వాత అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ కాకపోవడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకవేళ మళ్లీ దరఖాస్తు చేస్తే అల్రెడీ అప్లైడ్ అని వస్తుందంటూ దరఖాస్తుదారులు వాపోతున్నారు. కాగా ఎల్లుండితో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగియనుంది.

పెండింగ్‌లో ఉన్న 6 లక్షలకు పైగా అర్జీలు : కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దారు ఆఫీసుల్లో ఆరు లక్షలకుపైగా అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు రెండో శనివారం, ఆదివారం, సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆఫీసులు పనిచేయవు. దీంతో ఈ పెండింగ్ దరఖాస్తులు ఎలా పరిష్కారమవుతాయని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మెరుగైన రాయితీతో రూ.4 లక్షల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించడంతో యువత ఈ పథకానికి భారీగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటివరకూ 14 లక్షల మందికి పైగా ఈ పథకానికి దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

ఏళ్ల తరువాత పథకం రావడంతో : 6 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసే అవకాశం రావడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఈ పథకంపై ఆశలు పెట్టుకుంది. ఈ పథకం దరఖాస్తుల

..మిగతా 2లో






హనుమాన్ విజయోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



# నిఘా వర్గాల హెచ్చరిక

### దేశంలో ఉగ్రదాడులు జరిగే ఛాన్స్!

**ముంబయి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** భారత్‌లో ఉగ్ర దాడులు జరగవచ్చని నిఘా సంస్థలు హెచ్చరికలు చేశాయి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు దిగవచ్చని హెచ్చరించాయి. ఇప్పటికే రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని వెల్లడించాయి. నదీమార్గాల ద్వారా తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. 26/11 ముంబయి దాడుల్లో కీలక కుట్రదారు అయిన తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం.

2008 నవంబర్ 26న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని మారణహోమం సృష్టించారు. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో గన్స్‌తో, బాంబులతో

..మిగతా 2లో

# ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు

### కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

### ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం

..మిగతా 2లో

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

### ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు.. గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి

### కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత.. రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి

### తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య



**తిరుపతి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ

..మిగతా 2లో



### శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ

# తెలుసుకోవాలి

### మాతృభూమికిసే చేసేందుకు

### శివాజీ స్ఫూర్తి రావాలి

### కేంద్రహోంమంత్రి అమిత్ షా

**ముంబయి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి

..మిగతా 2లో

# వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోం

### నిరసనల నేపథ్యంలో సిఎం మమత వెల్లడి

### అల్లర్లను అణచడంలో మమత విఫలమయ్యిందన్న బిజెపి




**కోల్‌కతా, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం

..మిగతా 2లో

# వనజీవి రామయ్య మృతి

### ప్రధాని దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు

..మిగతా 2లో



## పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళాలు అందజేత

### 50 వేలు అందజేసిన దాత సుధాకర్ రెడ్డి

కెటిదొడి,ఏప్రిల్12(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం రాయచూరు జిల్లా గాజులపాడుకు చెందిన భక్తుడు సుధాకర్ రెడ్డి రూ.50వేల నగదును విరాళాలుగా అందజేశారు. ముందుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దాత సుధాకర్ రెడ్డి దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి ఉత్సవాలు హిందూ ప్రజలందరూ కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) కార్యదక్షుడు స్వామి భక్తి పరాయణుడు అపరిమిత ధైర్యశాలి హనుమాన్ జన్మదిన ఉత్సవాలు హిందూ ప్రజలందరూ కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నియోజకవర్గ పరిధిలోని బేగంపేట డివిజన్లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో రమేష్ పాల్గొన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, టోచర్, అరుణ్, భరత్, నరేష్, పర్వేజ్ , రమాదేవి, రాధా తదితరులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) హనుమాన్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ యూత్ అసోసియేషన్ వాళ్ళు నెలకొల్పిన హనుమాన్ మండపాన్ని యువకుల ఆహ్వానం మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమ వంటి ధైర్యం, ఉన్నత శీలం, నా అనుకున్న వాళ్ళ కోసం దేనికైనా వెనుకాడక పోవడం వంటి లక్షణాలు రావాలని ఆకాంక్షించారు. హనుమా అంటే వస్తాడో లేదో కానీ జై శ్రీరామ్ అంటే మాత్రం తప్పకుండా మన పై ఆయన ఆశీస్సులు ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగరాజు, రగు, సూరి, శ్రీనాథ్, పవన్, రమేష్, మహేష్, కిరణ్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్‌లో లోపాలు.. సాంకేతిక సమస్యలు

మొదటి పేజీ తరువాయి...

స్వీకరణ మార్చి 15వ తేదీన ప్రారంభించినప్పటికీ అప్పటికీ రుణాల పరిమితి, కేటగిరీలు, రాయితీ నిధులకు సంబంధించి స్పష్టత రాలేదు. 10 రోజుల తర్వాత అంటే మార్చి 25న ఈ పథకం విధివిధానాలపై సర్కారు ఉత్తర్వులు జారీచేసింది. ఆ తరువాత ఈబీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టింది.

సర్వర్‌పై ఒత్తిడితో : మీసేవ ద్వారా జారీచేసిన కుల ధ్రువీకరణపత్రాలు(క్యాస్ట్ సర్టిఫికెట్) ఇవ్వాలని స్పష్టంచేసింది. దీంతో గతంలో ఇచ్చిన కులధ్రువీకరణ పత్రాల స్థానంలో మీసేవ ధ్రువీకరణల కోసం యువత పెద్దఎత్తున దరఖాస్తు చేశారు. రేషన్‌కార్డు లేకుంటే ఆదాయ ధ్రువీకరణ(ఇన్‌కమ్) ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో లక్షల మంది ఆ పత్రాల కోసం మీసేవ కేంద్రాల్లో అప్లికేషన్లు ఇచ్చారు. ఆ విధంగా ఇప్పటివరకు మీసేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 16 లక్షలకు పైగా క్యాస్ట్, ఇన్‌కమ్ ధ్రువీకరణ పత్రాలకు అర్జీలు వచ్చాయి. వీటిలో 10 లక్షల దరఖాస్తులను మాత్రమే అధికారులు ఆమోదించారు. సర్వర్‌పై ఒత్తిడితో రెవెన్యూ ఆఫీసుల్లో వీటి పరిష్కారం నిలిచిపోతోంది.

సెలవులు ఎక్కువగా రావడంతో : రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించి విధివిధానాలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి సెలవులు ఎక్కువగా వచ్చాయి. రంజాన్, ఉగాది, జగ్జీవన్‌రామ్ జయంతి రోజుల్లో రెవెన్యూ ఆఫీసులు పనిచేయలేదు. ప్రభుత్వం ఈ నెల 14ను గడువుగా ప్రకటించగా. ఈ నెల 12, 13, 14 తేదీల్లో ప్రభుత్వ ఆఫీసులు పనిచేయడంలేదు. దీంతో ధ్రువీకరణ పత్రాలు అందని దాదాపు ఆరు లక్షల మంది ఆందోళన చెందుతున్నారు. ఈ పత్రాల కోసం శుక్రవారం యువత భారీసంఖ్యలో కార్యాలయాల వద్ద ఎదురుచూస్తుండటం కనిపించింది.

దరఖాస్తు సమయంలోనూ సర్వర్ సమస్యలు : రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేయడానికి రూపొందించినటువంటి ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో సర్వర్ సమస్యలు నెలకొన్నాయి. దరఖాస్తు సమయంలో తరచూ సర్వర్ ఎర్రర్ మెసేజ్ రావడమనేది పరిపాటిగా మారింది. దీంతో ఒక్కో దరఖాస్తు చేయడానికి కనీసం అరగంటకు పైగా ఎదురుచూడాల్సి వస్తోందని యువత పేర్కొంటున్నారు.

## వనజీవి రామయ్య స్మృతి

మొదటి పేజీ తరువాయి...

నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

# జోరుగా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్

### వ్యసనంగా మారిన క్రికెట్ బెట్టింగ్

### ఈజీ మని కోసం యువకుల ఆరాటం

### పందెం కోసం బైక్‌లు, కార్లు,బంగారం తాకట్టు

### వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే..

### పట్టణాలు,పల్లెలు అని తేడా లేకుండా బెట్టింగ్‌కు పాల్పడుతున్న యువత

### బెట్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: గద్వాల పోలీసులు



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు చెలరేగిపోతున్నాయి. ఐపీఎల్ పోటీలు ఊపందుకోవడంతో పందేలను కూడా జోరుగా సాగిస్తున్నాయి. టాస్ పడ్డప్పటి నుంచి బెట్టింగ్‌లు ప్రారంభించి మ్యాచ్ ముగిసే వరకూ కొనసాగిస్తున్నాయి. ధనాధన్ టోర్నీలో సిక్సర్లు, ఫోర్లతో పరుగుల వరద పారుతుండగా.. బంతిబంతికీ బెట్టింగ్ వేసి అనేక మంది ఆర్థికంగా 'ఔట్' అవుతున్నారు. అప్పులపాలై పొలాలు, స్థలాలు అమ్ముకొని వీధిన పడుతున్నారు. బెట్టింగ్‌లకు అలవాటుపడిన వారి జేబులు ఖాళీ అవుతుండగా, పంటర్స్‌కి మాత్రం కాసుల వర్షం కురుస్తోంది. గతంలో బోర్డులు ఏర్పాటు చేసి ఏజెంట్ల ద్వారా ఆడేవారు. అయితే ప్రస్తుతం యాప్స్‌లో అలవాటు పడ్డారు. రెండు నెలలపాటు ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు బెట్టింగ్ నిర్వాహకుల భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు.

#### చాప కింద నీరులా వ్యాపిస్తున్న బెట్టింగ్

ఎక్కడ చూసినా క్రికెట్ అభిమానులు టీవీలకు సెల్‌ఫోన్ లకు అతుక్కుపోతున్నారు. నగరాలు, పట్టణాలు, పల్లెటూళ్లలోనూ క్రికెట్ ఫీవర్‌తో ఊగిపోతున్నారు. మరోవైపు ఐపీఎల్ పేరిట బెట్టింగ్ జోరందుకున్నది. చాపకింద నీరులా వ్యాపిస్తున్నది. ప్రధానంగా యువకులు బెట్టింగ్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొంతమంది తక్కువ టైంలో ఎక్కువ మనీ సంపాదించవచ్చనే అత్యాశతో సర్వం కోల్పోతున్నారు. క్రికెట్ ప్రేమికుల వ్యసనాన్ని, బలహీనతలను ఆసరాగా చేసుకొని బెట్టింగ్ ముఠాలు తమ బుట్టలో వేసుకుంటున్నాయి. జిల్లాలో రంగంలోకి దిగిన పలు ముఠాలు ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి బెట్టింగ్ నడిపిస్తున్నట్లు తెలిసింది. ఈ పీఎల్ సీజన్ లో వరసగా సుమారు 74 మ్యాచ్ లు జరుగుతుండటంతో.. బెట్టింగ్ ల జోరుకు అడ్డుకట్ట అనేదే లేకుండా పోయింది. మార్చి 22వ తేదీ ఐపిఎల్ ప్రారంభమైనుంచి బెట్టింగ్ రాయుళ్ల హవా మొదలైంది. చాల మంది బెట్టింగ్‌కు పాల్పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ బెట్టింగ్ జోరు ఇప్పుడు పట్టణం నుంచి పల్లెదాకా పాకింది. ప్రధానంగా ఈ బెట్టింగ్‌లో యువత ఎక్కువగా ఉంటుండడం ఆందోళన కల్గిస్తోంది. మరికొందరు ప్రాణాల మీద కు సైతం తెచ్చుకుంటున్నారు

#### యాప్తో అంతా గుట్టుగా..

ఒకప్పుడు బెట్టింగ్ అంటే బోర్డు పెట్టి, దానికి చరవాణులు అనుసంధానం చేసి బెట్టింగ్ నిర్వహించేవారు. ఫోన్లో సమాచారం తీసుకొని పుస్తకాల్లో నమోదు చేసేవారు. చరవాణి నంబర్లపై నిఘా పెడితే పోలీసులకు దొరికేవారు. తాజాగా బెట్టింగ్ యాప్లు వచ్చేశాయి. అందులో గ్రూప్లు ఏర్పాటు చేసుకొని బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఫలితంగా బుకీలను పట్టుకోవడం కష్టమవుతోంది.

#### రేటింగ్సే బెట్టింగ్‌కు ఆధారం..

మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్‌ను, బలాబలాలను బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటింగ్, బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్‌ను ఇస్తూ యువత జీవితాలతో బుకీలు ఆటలు ఆడుకుంటున్నారు.బెట్టింగ్‌లో కోల్పోయిన వస్తువులను వెనక్కి తీసుకురాలేక, ఇంట్లో నిజాన్ని చెప్పలేక నరకయాతన అనుభవిస్తున్నారు. జిల్లాలో చాలా ప్రాంతంలో ఉండే యువకులు ఏకంగా కొందరు తమ జీవనధారంగా బెట్టింగ్‌ను చేసుకున్నారంటే ఏ స్థాయిలో వ్యసనంగా మార్చుకున్నారో అర్థం చేసుకోవచ్చు.

#### పందెం కోసం బైక్‌లు, కార్లు,బంగారం తాకట్టు

మైదానంలో ఆడాల్సిన క్రికెట్‌కు ఫుల్ స్టాప్ పెట్టెసి అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో లేదంటే టీవీల ముందు చేరి బెట్టింగ్ అనే మహమ్మారిని తమ జీవితంలోకి ఆహ్వానించి అటు ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగానే కాకుండా తల్లిదండ్రులను సైతం క్షోభకు గురిచేస్తున్నారు. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగ్‌వైపు అడుగులేస్తూ జేబులను గుల్లచెసుకుంటున్నారు. గతంలో ముఖ్యమైన పట్టాణాలలోనే పరిమితమైన ఈ వికృత క్రీడ ఇప్పుడు పల్లెలకూ కూడా పాకింది. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్రవాహనం,సెల్‌ఫోన్ లేదా బంగారు గొలుసులను తాకట్టు పెట్టి, బెట్టింగ్ చేస్తున్నారు. పట్టణంలోనే కాకుండా జిల్లాలోని చాల గ్రామాలలో ఇదే తంతూ నడుస్తుంది. తాను కట్టిన జట్టు, ప్లేయర్‌లో గెలివాలనే ఆకాంక్షతో చదువులను సైతం పక్కన పెట్టి టీవీలకు లేదంటే సెల్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. తీరా ఆ గెలువకపోతే ఒత్తిడికి గురి అయ్యి మద్యం సేవిస్తూ వికృత చేష్టలు చేస్తున్నారు. కాగా ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లో సాగుతుండడంతో విషయం బయటకు పొక్కడం లేదు. ముఖ్యంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు యత్నించిన, చిన్న సాక్ష్యం కూడా దొరకడం లేదని చెప్పవచ్చు.

#### పోలీసుల 'నిఘా' ఏమైంది..

గతంలో ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభం కాగానే బెట్టింగ్ ఆడేవారిపై పోలీసులు నిఘా పెట్టేవారు. ఐడీ పార్టీ, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, టౌన్ ఐడి పార్టీ టీమ్స్ పేరిట ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు క్రికెట్ బెట్టింగ్ ఏజెంట్స్‌తోపాటు బెట్టింగ్‌రాయుళ్ల పై నిఘా పెట్టి కేసులు చేసిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు పోలీసులు బెట్టింగ్ బుకీలు, ఏజెంట్లు, బెట్టింగ్ రాయుళ్లను పట్టుకున్నదాఖలాలు లేవు. బెట్టింగ్ జరిగే విషయం పోలీసులకు తెలియడం లేదా లేక తెలిసినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారా అనే బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

#### కఠిన చర్యలు తీసుకుంటాం:

#### గద్వాల్ సీఐ -టంగుటూరి శ్రీను

క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధం, ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుంది. క్రికెట్ బెట్టింగ్‌ల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలి. బెట్టింగ్ అడ్డాలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. కావునా పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక నిఘా ఉంచాలి. బెట్టింగ్ కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలి.





## భక్తుల కోలాహలం నడుమ హనుమాన్ శోభయాత్ర

### గద్వాలలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలు ముస్తాబు చేశారు. ఆలయాలన్నీ విద్యుత్ దీపాలతో శోభాయమానంగా వెలుగొందుతున్నాయి. శనివారం తెల్లవారు జామునుంచే భక్తులు హనుమాన్ ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర ఉత్సవాలు నిర్వహించారు. గద్వాల కోటలో నుంచి శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీఅంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ శోభాయాత్ర కోసం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై వీర హనుమాన్ విగ్రహాన్ని చేర్చారు. వేలాది మంది భక్తుల కోలాహలం నడుమ గద్వాల పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ కొనసాగింది. హనుమాన్ శోభాయాత్రలో భారీగా భక్తులు



పాల్గొన్నారు. శోభాయాత్రలో హనుమాన్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మరోవైపు హనుమాన్ శోభాయాత్రలో కషాయ జెండాలు రెపరెపలాడాయి. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ర్యాలీ దద్దరిల్లింది. అంతకుముందు హనుమాన్ విగ్రహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి డికె స్నిగ్దారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, నాయకులు బండల వెంకట్రాములు, త్యాగరాజు, మాజీ జెడ్పీచైర్ పర్సన్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, బీఆర్ఎస్ ఇంచార్జి బాసుహన్మంతు నాయుడు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, హిందుబంధువులు శోభాయాత్రలో కొలువుదీరిన శ్రీ ఆంజనేయ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ పోలీసులు పలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.





## ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు

మొదటి పేజీ తరువాయి...

కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## 100 కాల్ చేసిన స్పందించని పోలీసులు

కేటి దొడ్డి, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం ఈర్లబండ గ్రామంలో ఓ వ్యక్తి 100 కు డయల్ చేసిన పోలీసులు స్పందించలేదని బాధితుడు ఆరోపించారు. తనకు ప్రాణహానీ ఉందని పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలు లేవు అని ఆరోపిస్తూ శనివారం సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ గా మారింది. ఈర్లబండ గ్రామానికి చెందిన రాయుడు తెలిపిన కథనం మేరకు తన ఇంటి ముందర నుంచి బహిరంగ విసర్జనకు వెళ్లే వారిని తిరగవద్దని చెప్పడంతో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తన పై దాడికి పాల్పడటం జరిగిందన్నారు. దాడి చేస్తున్న సమయంలో బాధితుడు డయల్ 100కు కాల్ పోలీసులు సకాలంలో స్పందించలేదని బాధితుడు ఆరోపించారు. తన పై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశాడు. దీనిపై కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ను వివరణ కోరగా... బాధితుడు రాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటా మన్నారు. బాధితుడు డయల్ 100కు చేసిన స్పందించిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బాధితుడు రాయుడు పై ఫిర్యాదు చేయడంతో రాయుడు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



రాజేంద్రనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన హనుమాన్ శోభా యాత్ర లో పాల్గొన్న విశ్వ హిందు పరిషత్ నాయకులు కిరణ్ గౌడ్, బీజేపీ నాయకులు వై శ్రీధర్, జి బాబు రావు తదితరులు





హనుమాన్ జయంతి, శోభా యాత్ర సందర్భంగా మైలార్ దేవుపల్లి డివిజన్ లో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి



బుద్వేల్, ఏప్రిల్12(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో శనివారం హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని ర్యాలీలు, శోభా యాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, మైలారేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, నాయకులు బొక్క బాలెడ్డి, జి.బాబురావు, ఎన్.మల్లారెడ్డి, ఎం కొమురయ్య, సులిగె వెంకటేశ్, ఆడికె జనార్ధన్, పాల్గొన్నారు. బీఆర్ఎస్ తరపున మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్, యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేం దర్ యాదవ్, యువ నాయకులు నోముల రాము యాదవ్ లు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని వివిధ బస్తీలు, కాలనీల మీదుగా సాగిన హనుమాన్ శోభా యాత్ర గౌలిగూడ మీదుగా తాడ్ బన్ చేరుకుంది.

**గట్టి పోలీసు బందోబస్తు:**

హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్, మైలార్ దేవు పల్లి, అత్తాపూర్, ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో, నరేందర్ , నాగేశ్వర రావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



హనుమాన్ శోభా యాత్ర సందర్భంగా మైలార్ దేవుపల్లి డివిజన్ పద్మశాలి పురం బస్తీలో జరిగిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, యువ నాయకుడు నోముల రాము యాదవ్ లు






సన్ సిటీలో ఆకాష్ నీట్-ఐఐటి ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సంస్థ ఇంచార్జ్ సూర్యకలారెడ్డి .. ఆకాష్ నీట్-ఐఐటి ఫౌండేషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యా బోధనలు జరగాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలి: మాజీ శాసనమండలి చైర్మన్ కే స్వామి గౌడ్**

బండ్లగూడ, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్య బోధనలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. శనివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీలో తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ శ్రీ స్వామి గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లు ఆకాష్ నీట్-ఐఐటి ఫౌండేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గం పట్టణ, గ్రామీణ ప్రాంతాల మిళితంతో కూడిన ప్రజలు నివసిస్తున్నారని అందుకు అనుగుణంగా విద్యార్థుల కు తక్కువ ఫీజులతో కోర్సులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సన్‌సిటీ ఆకాష్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సూర్యకళ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కోలన్ సుష్మ మహేందర్ రెడ్డి తదితరులున్నారు.



# నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు చర్చి గల్లి, గగన్ పహాడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు శివాజీ నగర్ ప్రాంతం లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు యువత పాల్గొని రక్తదానం చేయాలని కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులు కోరారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8..30నుండి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని రక్త దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులకు కోరారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం): ఈ నెల 14న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్న భారత రత్న, రాజ్యాంగ నిర్మాత , బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరుతు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు. శనివారం ఉప్పర్ పల్లి లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ, 14వ తేదీన ఉదయం 9 గంటల నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయ ంతి ఉత్సవాలు ప్రారంభమౌతాయన్నారు. ఈ ఉత్సవాలలో అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు హాజరౌతారన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు వనం నర్సింహ్మ మాదిగ, పి.జీవన్ దాస్. పలుగుచెరువు మహేశ్, రగడంపల్లి శ్రావణ్, గోల్కొండ రాజు, పచ్చ నర్సింగ్ రావు, పంబాల రాజు, ఎ.సూర్యం, దాసరి రమేశ్, ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు






# వైద్య కోర్స్ పట్టా స్వీకరించిన కోడిగంటి శ్రీజా రెడ్డి

**తల్లి కొడిగంటి యశోద. తండ్రి చంద్రారెడ్డి తో కలిసి పట్టా స్వీకరించిన శ్రీజా రెడ్డి**

శంషాబాద్,ఏప్రిల్ 12 ( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండల సీనియర్ నాయకుడు కోడిగంటి చంద్ర రెడ్డి. కొడిగంటి యశోద రెడ్డిల రెండవ కూతురు శ్రీజ రెడ్డి నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. శుక్రవారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన పట్టా ప్రధాన కార్యక్రమం లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ యూనివర్సిటీ అధికారుల సమక్షంలో శ్రీజ రెడ్డికి పట్టా ప్రదానం చేశారు. మొయినాబాద్ లోని సుజాత స్కూల్లో ఎస్ ఎస్ సి. శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. నీ పరీక్షలు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో 198 వ ర్యాంకు సాధించారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఫస్ట్ ర్యాంకు పొందిన ఆమెకు శుక్రవారం రాత్రి డాక్టర్ రెడ్డి ప్రధానం చేశారు. తన కూతురికి డాక్టరేట్ రావడం పట్ల యశోద రెడ్డి చంద్ర రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నప్పటినుండి చదువు పట్ల ఎంతో శ్రద్ధ కనబరిచే శ్రీజా రెడ్డి మొదటినుండి తాము ఊహించిన విధంగానే మంచి ఫలితాలను సాధిస్తూ వచ్చిందని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శ్రీజ రెడ్డి ఉన్నారని తెలిపారు. డాక్టరేట్ పొందడం వెనుక ఆమె ఎంతో కఠోర దీక్షతో రాత్రి పగలు తేడా లేకుండా విద్యను అభ్యసించారని కొనియాడారు. తల్లిదండ్రులుగా తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని యశోద రెడ్డి. చంద్ర రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. పేదలకు సేవ చేస్తా. కొడిగంటి శ్రీజ రెడ్డి. ఉస్మానియా మెడికల్ కాలేజ్ నుండి బ్యాక్గ్రౌండ్ లభించడం పట్ల శ్రీజా రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సేవ చేయాలనే తపనతో విద్యనువసించినట్లు తెలిపారు. వైద్య విభాగంలో వస్తున్న కొత్త చికిత్సలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె అన్నారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌కు జ్ఞాపికను బహుకరిస్తున్న బండారి శంకర్

# పూలే జయంతికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు ధన్యవాదాలు

రాజేంద్రనగర్, ఏప్రిల్12(ప్రభాత ఉదయం) మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహిం చుకునేందుకు రాజేంద్రనగర్ సర్కిల్ లో స్థలాన్ని కేటాయించడంతో పాటు పూలే కాంస్య విగ్రహానికి ఏర్పాటు చేసే విదంగా చూస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ హామీ ఇచ్చారు. పూలే జయంతి వేడుకలు విజయవంతంగా జరిగిన నేపద్యంలో ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్ ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు శనివారం ఉదయం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. జ్ఞాపికను బహుకరించారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్, నాయకులు కె.క్రిష్ణమాచారి డి.సత్యనారాయణ ముదిరాజ్, అడికె అర్జున్, బంగి శ్రీను, మల్లికార్జున్ గౌడ్, పుంజాల శ్రీనివాస్ గౌడ్, బుడిగెల బాబురావు. వర్కాల చందు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కె. రవి చంద్రన్

# మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి

రాజేంద్రనగర్, ఏప్రిల్12(ప్రభాత ఉదయం) : కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. రవిచంద్రన్, కె.యేసు రత్నం లు అన్నారు. శనివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్) లో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా రెండవ మహా సభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంట్రాక్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, మున్సిపల్ కార్మికులందరికి నెలకు రూ.26వేలు వేతనంగా చెల్లించాలన్నారు. ప్రమాదంలో కార్మికులు మరణిస్తే రూ.25లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలన్నారు.

**నూతన కమిటీ :**

మున్సిపల్ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా సత్రు నాయక్ నియమితులైనారు. ఉ పాధ్యక్షులుగా టి.ఆనంద్, కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం.మదిలేటి, ప్రధాన కార్యదర్శిగా వనంపల్లి జైపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పరమేశ్, సహయ కార్యదర్శులుగా సంజీవ, సంతోష లతో పాటు తొమ్మిది మంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ అధ్యక్షుడు కె. రామస్వామి, ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిడి శేఖర్ రెడ్డి, కె.నర్సింహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




మహిళకు బంగారు ఆభరణాలను అందచేస్తున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు


# కారులో మరచిన బంగారు నగలను బాధితురాలుకు అందజేసిన క్యాబ్ డ్రైవర్

బుద్వేల్, ఏప్రిల్12(ప్రభాత ఉదయం): కారులో మరిచిపోయిన నాలుగున్నర తులాల బంగారు నగలు, ఇతర వస్తువులను ఉబెర్ డ్రైవర్ పోలీసులకు అప్పగించిన సంఘటన ఇది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ జలాల్ బాబా నగర్ ప్రాం తానికి చెందిన సమీనా బేగం శనివారం మద్యాహ్నం బాలానగర్ లో ఉబెర్ క్యాబ్ ఎక్కి జలాల్ బాబానగర్ కు వచ్చింది. కారులో నాలుగున్నర తులాల బంగారు నగలు, మేకప్ సామాగ్రి మరచిపోయింది. ఇంటికి వచ్చి చూసుకుంటే బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ కనిపించలేదు. దీంతో అత్తాపూర్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ఉబెర్ క్యాబ్ డ్రైవర్ పానుగంటి మణిపాల్ కు ఫోన్ చేశాడు. అదే సమయంలో హనుగంటి మణిపాల్ కూడా తన కారులో ఉన్న బ్యాగ్ ను తీసుకుని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చాడు. అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు సమక్షంలో కారులో మరచిపోయిన నగలను సమీనా బేగం కు అప్పగించారు. క్యాబ్ డ్రైవర్ ను ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు అభినందించారు.

# ఫతేనగర్‌లో వాడవాడల హనుమాన్ జయంతి వేడుకలు

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) హనుమాన్ జయంతి సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివాలయంలోని హనుమాన్ దేవాలయంలో, మాధవి నగర్ లోని హనుమాన్ దేవాలయంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని, శివశంకర్ నగర్ కాలనీలో హనుమాన్ దేవస్థానంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నిందితులను అరెస్టు చేయాలంటూ
# రోడ్డుపై బైఠాయించిన బాధితులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం)హిజ్రాలే తన భర్త రామకృష్ణను హత్య చేశారంటూ, నిందితులను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న జగ్జీవన్ రామ్ చౌరస్తా రోడ్డు పై బాధితులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. రామకృష్ణ హత్య కేసులో ట్రాన్స్ జెండర్ శివానితో పాటు మరికొందరు ఉన్నారని పోలీసులు అరెస్టు చేయాలంటూ లేనిపక్షంలో పెట్రోల్ పోసుకుని చనిపోతామని రామకృష్ణ భార్య పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది. గద్వాల సీఐ టి.శ్రీను ఆద్వర్యంలో ఎస్ఐలు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. బాధితులు రోడ్డుపై భీష్మించి కూర్చున్నారు. పోలీసులు కలుగజేసుకుని నచ్చ చెప్పడంతో బాధితులను రాస్తారోకొను విరమించారు. మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణను ట్రాన్స్ జెండర్ శివాని చంపేసి జిల్లా ఆసుపత్రిలో శవాన్ని వదిలేసి వెళ్లిందని, రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని భాధితులు ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టి.శ్రీను మాట్లాడుతూ రామకృష్ణ భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పేర్కొన్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు, తొందర్లోనే కేసు నిజానిజాలు తెలుపుతామని సీఐ శ్రీను వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి, బాధితులకు అప్పగించారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి





సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.**
**కేసీఆర్ పదేళ్ల పాలనలో స్వర్ణయుగం.**
**నేడు అందాకారంలో రాష్ట్రం**
**భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదే.**
**రజతోత్సవ సభ సంబురాలు**
**అంబారాన్ని అంటాలి**
**సబితా ఇంద్రారెడ్డి**

చేవెళ్ల: ఏప్రిల్ 12( ప్రభాత ఉదయం) రాష్ట్రంలో కాంగ్రెస్ చీకటి పాలనను అంతమొందించి మరోసారి బంగారు తెలంగాణను చూసేందుకు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయ వంతం చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండల కేంద్రంలో గల స్టార్ కన్వెన్షన్ హాల్ జరిగిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ సన్నహాక సమావేశంలో సబిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.....నీరు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం, తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని, నాటి మన ప్రభుత్వం రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు.దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్ దే అన్నారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గురించి దిశానిర్దేశం చేయనున్నారని, సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు దా రెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్ , గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి , దయాకర్ రెడ్డి, పట్లోల్ల కృష్ణ రెడ్డి,అవినాష్ రెడ్డి, దేశమల్ల ఆంజనేయులు, నర్సింగ్ రావు,భరత్ రెడ్డి,విజయ్, శాంతకుమార్, పురుషోత్తం, బద్దం శశిధర్ రెడ్డి,పాపారావు, దర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, వంగశ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బ్యాగరి నర్సింలు, రంగయ్య గారి శ్రీనివాస్,వడ్ల పురుషోత్తం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి భారీ ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు





పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**రంగారెడ్డి: ఏప్రిల్ 12( ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాలలో జరిగిన వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



## హనుమాన్ జయంతి అందరి జీవితాల్లో
# ఆరోగ్యం, సంతోషం, ఆనందం తీసుకురావాలి

**స్వామి వారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మనతో ఉండాలని కోరుకుంటున్నాను.**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

రంగారెడ్డి: ఏప్రిల్ 12( ప్రభాత ఉదయం) ఈ హనుమాన్ జయంతి మహేశ్వరం నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలో అందరి జీవితాలలో ఆరోగ్యం, ఆనందం సిద్ధించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకున్నానని రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాపూర్ దేవతల గుట్ట శ్రీ. స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సబితా రెడ్డికి వేద పండితులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి సబితా రెడ్డి మాట్లాడుతూ... శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు, ఆంజనేయ స్వామితో శ్రీరాముడికి అనుబంధం ఏర్పడుతుంది. అది ఎలాంటిదంటే రావణుడు సీతామాతను అపహరించుకు పోయినప్పుడు, తిరిగి సీతామాతను శ్రీరాముడికి అప్పగించేంత వరకు ధర్మకార్యంలో శ్రీరాముడికి అండగా ఉంటాడని, తదనంతరం రావణాసురుడి అంతం తర్వాత... ఈ విజయం హనుమంతుడు లేనిదే మనకు దక్కేది కాదు అని,ఎప్పుడైతే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందో, ఆరోజే ప్రజలందరికీ శ్రీరాముడు ప్రకటించిన మాట.అప్పటి నుంచి చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు, హనుమాన్ విజయోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భక్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న సబితా రెడ్డి



వేద పండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న సబితా రెడ్డి



సబితా రెడ్డికి స్వాగతం పలుకుతున్న పూజారులు స్థానిక నాయకులు

# హనుమాన్ జయంతి.. భక్తులతో ఆలయాలు కిటకిట

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గద్వాలలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. నదీఅగ్రహారంలోని స్వయంభూ శ్రీఆంజనేయ స్వామి ఆలయం, పిల్లి గుండ్లలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయం, దౌదర్‌పల్లిరోడ్ లోని బండబావి ఆంజనేయ స్వామి ఆలయం, రాతిబురుజు లోని శ్రీఆంజనేయ స్వామి ఆలయం, దౌదర్‌పల్లిలోని బండబావి ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు అనేక ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

### శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దౌదర్ పల్లి రోడ్డు లో శ్రీ బండ బావి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భక్తులకు వడ్డించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గంలోని రైతులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అన్ని వ్యాపారాలు సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి అని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వెంటా నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, విజయ్, నాగిరెడ్డి ,నరహరి శ్రీనివాసులు , దౌలు, సుధాకర్, గోవిందు,వంట భాస్కర్, హనుమంతు ఆంజనేయులు, మధు పరుశురాముడు, వీరేష్, రాజు, అనిల్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



ఆంజనేయ స్వామి దర్శనం కోసం క్యూలో నిలబడ్డ భక్తులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608